క్లుప్తంగా

సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనులు



డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శనివారం మరమ్మతు పనులు నిర్వహించారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేసి మరమ్మతు పనులు పూర్తి చేసినట్లు ఏఈ గంగారాం తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



జక్రాన్‌పల్లి: మండలంలోని మునిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ రావుల శోభనమహేందర్‌గౌడ్ అన్న సుదర్శన్‌గౌడ్ ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బీజేపీ నాయకులు వకీల్ గంగారెడ్డి, గాజుల శేఖర్ తదితరులు ఉన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: అంతర్జాతీయ మానవ కర్తవ్య దినోత్సవం సందర్భంగా నగరంలోని వీఎన్ఆర్ పబ్లిక్ స్కూల్ లో శనివారం ప్రత్యేక పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేసీఐ పూర్వ అధ్యక్షులు చంద్రశేఖర్, యాదేశ్ మాట్లాడుతూ.. మానవ హక్కులతో పాటు మానవ కర్తవ్యాలను ప్రతి ఒక్కరూ గుర్తించి ఆచరించాలన్నారు. వ్యక్తి, సమాజం, దేశ ప్రగతికి అత్యంత అవసరమని అన్నారు. కార్యక్రమంలో జేసీఐ అధ్యక్షురాలు గౌతమి పెండోటి, మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్ పెండోటి, సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా సదస్సు



నిజామాబాద్ సిటీ: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంపై సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా సదస్సును నిర్వహించనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ రైతాంగ పోరాట వాస్తవాలు, వక్రీకరణలు అనే అంశంపై రూపొందించిన పుస్తకాన్ని నాయకులు విడుదల చేశారు. నే సదస్సును కార్మికులు, నాయకులు విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు నూర్జహాన్, సుజాత, రాజు, లక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

నిజామాబాద్‌అర్బన్: కవిత, రచన పోటీల్లో జాతీయస్థాయిలో బహుమతులు పొందిన విద్యార్థులను డీఈవో అశోక్ అభినందించారు. ఇందూర్ బాలసాహిత్య వేదిక ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో నిర్వహించిన పోటీల్లో జిల్లా నుంచి వంద మంది విద్యార్థులు పాల్గొని 13 మంది విద్యార్థులు బహుమతులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఇందూర్ బాలసాహిత్య వేదిక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌శర్మ, స్వర్ణ, సమత, వసంత, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	1,14,500	వెండి(కిలో)	1,34,500
22 క్యారెట్స్	1,05,727		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సింగ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	30	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	80
బీరకాయ	40	80	దోసకాయ	20	40
దొండకాయ	40	80	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	70	140	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	50	100	కరివేపాకు	40	80
మెంతికూర	60	110	చామగడ్డ	30	60
కొత్తిమీర	40	80	చిక్కుడుకాయ	50	90
పుదీనా	40	80	గోరుచిక్కుడు	50	90
క్యాప్సికం	40	80			

–సుభాష్‌నగర్



కోటగల్లిలో గుంపులుగా రోడ్లమీద తిరుగుతున్న కోతులు

ఇందూరులో కోతుల హల్‌చల్

- రోడ్ల మీదకు వచ్చేందుకు జంకుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



ఇందూరులో కోతులు హల్‌చల్ చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా రోడ్లమీద తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రోడ్లమీద వెళ్తున్న వారిని భయపెడుతున్నాయి. కోటగల్లి, ఖలీల్‌వాడీ, గాయత్రినగర్, సాయినగర్, దుబ్బ, సుభాష్‌నగర్, కంఠేశ్వర్‌లోని గల్లీల్లో తిరుగుతూ రోడ్డు గుండా వెళ్లే వారిపై దాడులు చేస్తున్నాయి. బల్దియా అధికారులు కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – నిజామాబాద్ సిటీ



పడకల్‌లో అలుగుపై నుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు

జక్రాన్‌పల్లిలో వర్షం

జక్రాన్‌పల్లి: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జక్రాన్‌పల్లి మండలంలోని ఆయా గ్రామాల్లోని చెరువులు కుంటలు పూర్తిగా నిండి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మండలంలో అతి పెద్ద చెరువులైన జక్రాన్‌పల్లి, పడకల్, తొర్లికొండ చెరువులు పూర్తి స్థాయిలో నిండి అలుగులపై నుంచి ప్రవహిస్తున్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు చెరువు వద్దకు వెళ్లి ఆహ్లాదాన్ని పొందుతున్నారు. కాగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరాయి, దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆయా ప్రాంతాల్లో పంట పొలాలు నీట మునిగాయి.

ప్రయాణం.. నరకప్రాయం

- అడుగడుగునా గుంతలు, బురద
- తరచూ ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



బురదతో నిండిన గుంతలలో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న వాహనదారులు



మాధవనగర్ ఆర్‌వోబీ వద్ద ఏర్పడిన గుంతలు

డిచ్‌పల్లి: మాధవనగర్ వద్ద నిర్మాణంలో ఉన్న ఆర్‌వోబీ పనులు నత్తనడకన సాగుతున్నాయి. తరచూ కురుస్తున్న భారీ వర్షాలతో ఆర్‌వోబీకి ఇరు వైపులా ఉన్న రోడ్లపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. నల్లమట్టి బురద కావడం, భారీ గుంతలతో తరచూ వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ఆర్‌వోబీ వద్ద కనీసం లైట్లు లేకపోవడంతో రాత్రి పూట చీకట్లో ఈ ప్రమాదాలు మరింత ఎక్కువగా జరుగుతున్నాయి. వాహనదారుల గోడు పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.



ఆర్‌వోబీ పిల్లర్ వద్ద మలుపులో ప్రమాదకరంగా ఉన్న గుంత



బురదమయంగా మారిన రోడ్డు



మాధవనగర్ ఆర్‌వోబీ వద్ద రాంగ్‌రూట్‌లో వెళ్తున్న వాహనదారులు

శివాజీ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ



సిరికొండ: మండలంలోని పాకాల గ్రామంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ నిర్మాణానికి గ్రామస్తులు శనివారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో గంగాధర్, బాలు, వెంకటి, సేవాలాల్, లక్పతి, రఘుపతి, లాల్‌సింగ్, శ్రీను, రవి, నర్సయ్య, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను నిలబెట్టుకోవాలి

నిజామాబాద్‌అర్బన్: సమగ్రశిక్ష ఉద్యోగులకు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజు, ఉపేందర్‌లు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పి నేటికి అమలు చేయలేదన్నారు. గతేడాది చేపట్టిన సమ్మె కాలపు విరమణ హామీలను అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.

ఎస్సీ హాస్టల్‌లో తల్లిదండ్రుల సమావేశం



జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ ఎస్సీ బాలుర వసతి గృహంలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సహాయ అధికారి రొడ్డ రాజగంగారాం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులపై తల్లిదండ్రులకు వివరించారు. విద్యా, ఆహార పదార్థాలు, ఆరోగ్యం, ఆవాసం తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సంతోష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మొటాటిరెడ్డి సంఘం సభ్యులు



మోపాల్: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని ఇటీవల ఎన్నికైన మోపాల్ మండల మొటాటిరెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేయగా, నూతన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో మొటాటిరెడ్డి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కార్యవర్గ సభ్యులు విన్నవించారు. మొటాటిరెడ్డి సంఘ సభ్యులకు అన్ని విధాల అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నాయకులు, సంఘ సభ్యులు సూర్యారెడ్డి, ఎల్లొల్ల సాయిరెడ్డి, సతీశ్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, మాన్క పృథ్వీరాజ్, నూతన అధ్యక్షుడు గుడి ప్రవీణ్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి మహేశ్‌రెడ్డి, కోశాధికారి రవీందర్ రెడ్డి, సంఘ సభ్యులు ఉన్నారు.

జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని కలిసిన నాయకులు



నిజామాబాద్ సిటీ: జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్‌భాను చిబ్‌ను జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, జిల్లా నాయకులు కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ మాట్లాడుతూ.. ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన ఓటు చోర్ యాత్రలో భాగంగా ప్రతి బూత్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులు దొంగ ఓట్లను గుర్తించాలన్నారు. అనంతరం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్ జాతీయ అధ్యక్షుడిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు విఘ్నేశ్ యాదవ్, నరాల నిహార్, వెంకట్ రామారావు, రఘునాథ్ వివిధ అసెంబ్లీల అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, చరణ్ గౌడ్, మెయిన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

- బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మోర్తాడ్: రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, రైతులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మోర్తాడ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రశాంత్‌రెడ్డి మాట్లాడారు. సకాలంలో యూరియా అందించే తెలివి లేకున్నా రూ. లక్షన్నర కోట్లతో మూసినది రివర్స్ ఫ్రంట్ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డాంబికాలు పలుకుతున్నారని దుయ్యబట్టారు. బాల్కొండ నియోజకవర్గంలో యూరియా కోసం రైతులు ఎంతో కష్టంను ఎదుర్కొంటున్నారని సుంకెట్‌లో చెప్పులు లైన్‌లో పెట్టి రాత్రింబవళ్లు కాపలా కాశారని తెలిపారు. యూరియా కొరత తీర్చకపోతే రైతులతో తాము కూడా కలిసి పోరాటం చేస్తామన్నారు. నాయకులు రాజాపూర్ణనందం, పాపాయి పవన్, భోగ ఆనంద్, ఏనుగు రాజేశ్వర్, ఒల్లెం దేవదాస్ పాల్గొన్నారు.

హిందూ సమాజాన్ని జాగృతం చేయాలి





మాట్లాడుతున్న ఆర్‌ఎస్‌ఎస్ ఇందూరు విభాగ్ ప్రచారక్ నర్రా వెంకట శివకుమార్, పాల్గొన్న ప్రజలు

- ఆర్‌ఎస్‌ఎస్ ఇందూరు విభాగ్ ప్రచారక్ నర్రా వెంకట శివకుమార్

సుభాష్‌నగర్: హిందూ సమాజాన్ని జాగృతం చేయాలని ఆర్‌ఎస్‌ఎస్ ఇందూరు విభాగ్ ప్రచారక్ నర్రా వెంకట శివకుమార్ అన్నారు. ఆదర్శ హిందూ కుటుంబంగా మన కుటుంబాలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇస్కాన్ కంఠేశ్వర్ కేంద్రం ఆధ్వర్యంలో మాక్లూర్ మండలంలోని చిన్నాపూర్‌లో ఉన్న అర్బన్ పార్క్‌లో ఇస్కాన్ కుటుంబ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకట శివకుమార్ మాట్లాడుతూ.. ప్రపంచానికి జ్ఞాన భిక్ష పెట్టిన దేశం భారతదేశమని, మానవ సంబంధాల విలువను ప్రపంచానికి చాటిచెప్పిన సంస్కృతి మన హిందూ సంస్కృతి అని అన్నారు. అలాంటి సంస్కృతిని భారతీయులు మర్చిపోయి విదేశీ సంస్కృతి మోజులో కొట్టుమిట్టాడుతున్న సమయంలో ఇస్కాన్ తనదైన శైలిలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు హిందూ సంస్కృతి మాధుర్యాన్ని తెలియజేస్తుందన్నారు. భజన కీర్తన కథ, కథనం వంటి అనేక కార్యక్రమాల ద్వారా ఇస్కాన్ కోట్ల హిందూ కుటుంబాల్లో సంస్కారాలను నింపిందని గుర్తు చేశారు. విదేశాల్లో సైతం ఇస్కాన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలతో కోట్లాది మంది హిందూ ధర్మాన్ని స్వీకరిస్తున్నారని, ఇది గర్వించదగ్గ విషయమన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రారంభించి వందేళ్లు పూర్తవుతున్న శుభసందర్భంగా ఈ విజయదశమి నుంచి మొదలుపెట్టి 2026 విజయదశమి వరకు హిందూ సమాజాన్ని జాగృతం చేసే వివిధ కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. ఏడాది నిర్వహించే కార్యక్రమాల్లో అన్ని వయస్సుల వారు కుటుంబ సమేతంగా పాల్గొని హిందూ సమాజం జాగృతి శక్తిని ప్రపంచానికి చాటి చెప్పాల్సిన అవసరముందన్నారు. మన ధర్మాన్ని మనం తెలుసుకోనంత కాలం చీకట్లోనే ఉండిపోతామని అన్నారు. కార్యక్రమంలో ఇస్కాన్ కంఠేశ్వర్ అధ్యక్షుడు రామానంద రాయ్ ప్రభుదాస్, బీజేపీ నాయకులు మాదాసు స్వామియాదవ్, రమణ గోపేస్ ప్రభు, సీతాయచంద్ ప్రభు, బలరాం ప్రభు, ప్రాణప్రియ ప్రభు, సర్వనాథ ప్రభు, రాధా రాజా గోపిక ప్రభు, సునీల్ ప్రభు జీ, గంగారాం ప్రభు, రోహిత్ ప్రభు, సుగోపి మాలతీ దేవి, సత్య వ్రత దేవి, సనాతన గోపేశ్వరి, మా సుందరీ దేవి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలు గ్రామీణస్థాయికి చేరేలా చూడాలి

- ఎంపీ ధర్మపురి అర్వింద్



ఎంపీ అర్వింద్‌తో దిశా కమిటీ సభ్యులు

సుభాష్‌నగర్: కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ స్థాయికి చేరే విధంగా దిశా కమిటీ సభ్యులు కృషి చేయాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి సూచించారు. రాష్ట్రస్థాయి దిశా కమిటీ సభ్యుడు దమ్మారెడ్డి ప్రదీప్ రెడ్డి, జిల్లా దిశా కమిటీ సభ్యులు గజవాడ హనుమంతరావు, కొండా ఆశన్న, లింగంపల్లి లింగం, నేనావత్ విజయ ఎంపీ అర్వింద్ ధర్మపురిని సుభాష్‌నగర్‌లోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు, దిశా కమిటీ సమావేశంలో చర్చించాల్సిన అంశాలు, పలు విషయాలపై ఎంపీ సూచనలు చేశారు. దిశా కమిటీ సభ్యులుగా నియమించినందుకు వారు ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అవయవదానం ఆదర్శనీయం



రాజేశ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భూపతిరెడ్డి

డిచ్‌పల్లి: తాను మరణిస్తూ అవయవదానం తో ముగ్గురి జీవితాల్లో వెలుగులు నింపిన బుర్ర రాజేశ్ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామానికి చెందిన యువకుడు బుర్ర రాజేశ్ (33) ఒక ప్రైవేట్ సంస్థలో పని చేస్తున్నాడు. ఈ నెల 5న అధిక రక్తపోటుతో కుప్పకూలిపోవడంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. అక్కడి వైద్యులు రాజేశ్ బ్రెయిన్ డెడ్ అయినట్లు ప్రకటించారు. జీవన్‌దాన్ వైద్యబృందం రాజేశ్ కుటుంబీకులకు అవయవదానంపై అవగాహన కల్పించారు. కుటుంబీకుల అంగీకారంతో రాజేశ్ శరీరం నుంచి కాలేయం, రెండు కంటి కార్నియాలను సేకరించి ముగ్గురికి అమర్చారు. ఇలా తాను మరణిస్తూ మరో ముగ్గురి జీవితాల్లో వెలుగులు నింపాడు. విషయం తెలుసుకున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి శనివారం గ్రామానికి వెళ్లి రాజేశ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. అవయవదానానికి అంగీకరించిన రాజేశ్ కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం తరపున వారి కుటుంబాన్ని ఆదుకుంటామని, రాజేశ్ భార్యకు అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగం ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, డీసీసీ డెలిగేట్స్ వాసుబాబు, ధర్మాగౌడ్, శ్యాంసన్, సొసైటీ చైర్మన్ రాంచందర్ గౌడ్, మురళి, ప్రవీణ్, ఇర్ఫాన్, సోమనాథ్, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ నిధులతో రైతులను చైతన్యపర్చండి



నిజామాబాద్ సిటీ: ఆత్మ నిధులతో రైతులను చైతన్యపర్చాలని ప్రభుత్వాన్ని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోటగల్లిలో ఉన్న పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులను వివిధ పంటలు, వాటి సాగు వివరాలు తెలిపేందుకు ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి వారిని చైతన్యపరిచే విధంగా శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. నాయకులు దేశెట్టి సాయిరెడ్డి, ఎల్.పరువయ్య. బి.సాయిలు, సహాయ కార్యదర్శులు బస్సీ, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు విఠల్, పోషన్న పాల్గొన్నారు.

ఎన్‌డీసీసీబీ వైస్‌చైర్మన్‌కు మాతృవియోగం



మంగమ్మ (ఫైల్)

మోపాల్: ఎన్‌డీసీసీబీ వైస్ చైర్మన్, బోర్గాం(పి) సొసైటీ చైర్మన్ నల్ల చంద్రశేఖర్‌రెడ్డి మాతృమూర్తి నల్ల మంగమ్మ(87) శనివారం వృద్ధాప్య అనారోగ్య సమస్యలతో మృతిచెందారు. మంగమ్మ మృతి విషయం తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు ఆమె పార్థీవదేహంపై పూలమాలలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతిమ యాత్రలో ఎన్‌డీసీసీబీ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి, నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నగేశ్ రెడ్డి, బాడ్సి శేఖర్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు సందగిరి భూమారెడ్డి, ఈగ సంజీవ్‌రెడ్డి, కెతావత్ యాదగిరి, సాంబారి మోహన్, సూర్యారెడ్డి, చిట్టి సాయిరెడ్డి, గోర్కంటి లింగం, కంజర్ భూమయ్య, వేల్పూర్ భూమయ్య, బ్యాంకు డైరెక్టర్లు, ఉద్యోగులు, సొసైటీ చైర్మన్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.